క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెక్కు అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం లక్ష్మీవిలాసపురం గ్రామానికి చెందిన లోకేష్‌కు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం పంపిణీ చేశారు. లోకేష్ రోడ్డు ప్రమా దానికి గురయ్యారు. ఆస్పత్రి ఖర్చులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును తిరుపతిలో మంత్రి నివాసంలో బాధితుడికి అందజేశారు. సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి, వైఎస్సార్ టీయూసీ మండల నాయకుడు మునిరాజ, ఎంపీటీసీ సభ్యుడు వేలు, సర్పంచ్ సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోవిందన్ తదితరులు పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు



ఏర్పేడు: మండలంలోని ఎండీపుత్తూరు ఎస్సీ కాలనీలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో శుక్రవారం ముళ్లపొదలను తొలగించారు. కాలనీలో రోడ్డుకు ఇరువైపుల ముళ్లపొదలు దట్టంగా పెరగడంతో విష పురుగుల బెడద ఎక్కువైంది. గ్రామస్తుల విన్నపం మేరకు సర్పంచ్ జేసీబీతో పొదలను తొలగింపజేసి సమస్యను పరిష్కరించారు. ఎంపీటీసీ సభ్యురాలు పద్మమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు మురగయ్య, రామచంద్రయ్య, హేమాద్రి, సురేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓలు

సత్యవేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యా విధానాలను అమలు చేస్తూ ప్రమాణాలు పెంచాలని ఎంఈఓ కె.రవి అన్నారు. శుక్రవారం ఎంపీపీఎస్ పాఠశాల(వాటర్ ట్యాంక్ స్కూల్)ను ఎంఈఓ –2 ఎంఈఓ ఉషతో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థులతో ఇంగ్లిషు, తెలుగు పుస్తకాలలోని పలు పాఠ్యాంశాలను పఠనం చేయించారు. రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. తాగునీరు స్వచ్ఛంగా ఉండాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. హెచ్ఎం కె.రోహిణి, ఎంఆర్పీ చెంగమ్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం



భూమి పూజలో పాల్గొన్న నాయకులు

నాగలాపురం: మండలంలోని కోతవీధిలో దేశమ్మ గుడి నుంచి కోటవీధి చివరి వరకు సెమెంటు రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులతో సెమెంటు రోడ్డు నిర్మిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ సునీత, 8వ వార్డు సభ్యుడు గౌతమ్, మార్కెట్ కమిటీ సభ్యుడు కులశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న బీజేపీ

వరదయ్యపాళెం: దేశంలోని కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్ పేర్కొన్నారు. గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్ర వారం వరదయ్యపాళెంలో ఆ పార్టీ అనుబంధ సంఘాలు ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించకుండా నష్టం జరిగే చట్టాలను అమలు చేస్తూ మోదీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందని నినాదాలు చేశారు. సీపీఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్, ఏఐటీయూసీ నాయకులు చంద్రా, మురళి, బాలగురునాథం, సీఐటీయూ నాయకులు శాంతి, ధనంజయులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి

సత్యవేడు: రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని సీఐటీయూ డివిజన్ సెక్రటరీ ఎం. రమేష్ కోరారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె– గ్రామీణ భారత్ బంద్‌కు సంఘీభావంగా నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర సంస్థల్లో ఖాళీగా ఉన్న 12 లక్షల పోస్టులను భర్తీ చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నిర్మల, గ్రీన్ అంబాసిడర్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.





నారాయణవనం: పెద్ద శేషవాహన సేవలో కల్యాణ వెంకన్న, పల్లకీసేవలో..



కల్పవృక్షంపై..



తిరుచ్చి వాహనంపై



చంద్రప్రభపై స్వామివారి విహారం

సప్త వాహనాలపై వేంకట వైభవం



సత్యవేడు: సూర్యప్రభపై ఊరేగింపు



ఏర్పేడు : సూర్యప్రభపై శ్రీవేంకటేశ్వరస్వామి



సూర్యప్రభ వాహనంపై కల్యాణ వెంకన్న విక్రుతమాలలో..

నారాయణవనం: సూర్యజయంతిని పురస్కరించుకుని టీటీడీ అనుబంధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఏడు వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం వేకువ జామున 3 గంటలకు సుప్రభాతసేవతో ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్యపూజా కైంకర్యాలను పూర్తి చేశారు. 4 గంటలకు ఏకాంతంగా వెంకన్న, పద్మావతీ అమ్మవార్ల మూలవిరాట్‌లకు శుక్రవార అభిషేకాలను నిర్వహించారు. ఉదయం 6.30 గంటలకు సూర్య వాహనాన్ని అధిరోహించి గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తుల నుంచి హారతులు అందుకున్నారు. తదుపరి వరుసగా పెద్దశేష, పల్లకి, కల్పవృక్ష, చిన్నశేష వాహనాలపై విహరించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుచ్చి వాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేతంగా కల్యాణ వేంకటేశ్వరస్వామి మాడ వీధుల్లో విహరించి ఆలయానికి చేరుకున్నారు. అర్చకులు ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌తో స్నపన తిరుమంజనం నిర్వహించి, గంగాళంలో చక్రత్తాళ్వార్‌కు అవభృథస్నానం చేయించి చక్రస్నానం పూర్తి చేశారు. రాత్రి సర్వాలంకార భూషితుడైన స్వామివారు చంద్రప్రభ వాహనంపై పురవీధుల్లో విహరించారు. టీటీడీ స్థానిక ఆలయాల సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఏవీఎస్‌వో బ్రహ్మానందరాజు, ఆలయ జమేదార్ వెంకటరమణ పర్యవేక్షించారు.

భక్తి శ్రద్ధలతో రథ సప్తమి

సత్యవేడు: మండలంలో రథ సప్తమి పండుగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే పుణ్య స్నానాలు ఆచరించి ఆవు పాలను పిడకల పొయ్యిపై పొంగించి తయారు చేసిన క్షీరాన్నాన్ని శ్రీసూర్య నారాయణస్వామికి నైవేద్యంగా సమర్పించారు. స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజారులు రథ సప్తమి విశిష్టతను భక్తులకు వివరించారు. స్వామివారిని సూర్యప్రభపై ఊరేగించారు.

ఏర్పేడు: మండలంలోని విక్రుతమాల సంతానసంపద వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ జీర్ణోద్ధరణ కర్త, తిరుపతి బోత్ ఆస్పత్రి అధినేత డాక్టర్ పసుపులేటి హరిప్రపసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి వివిధ రకాల అభిషేక పూజలు, అలంకరణలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సూర్యప్రభ వాహనంపై స్వామివారిని ఊరేగించారు.

సూర్యభగవానుడికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీజలవినాయకస్వామి ఆలయ సమీపంలో వెలసిన శ్రీసూర్యభగవానుడికి రథసప్తమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో స్వామివారి సన్నిధి ఎదురుగా ఉన్న సూర్యభగవానునికి కూడా ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి సూర్యప్రభ, జ్ఞానప్రసూనాంబ అమ్మవారు చప్పరం అధిష్టించి మాడ వీధుల్లో ఊరేగారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించారు. చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికి జగనన్నే రావాలి



ఏర్పేడు: ఇసుకతాగేలిలో కరపత్రాలు అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



శ్రీకాళహస్తి: పథకాలను వివరిస్తున్న శ్రీవాణిరెడ్డి

ఏర్పేడు: మరింత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. శుక్రవారం సిద్ధం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇసుకతాగేలి, ఎస్సీ, ఎస్టీ కాలనీలు, రామాపురం, గోపాలపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమెమాట్లాడుతూ కరోనా సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను ఆపకుండా సీఎం జగనన్న సక్రమంగా అమలు చేశారని చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను నమ్మ వద్దని తెలిపారు. మహిళల అభ్యున్నతికి పలు పథకాలను జగనన్న అమలు చేస్తున్నారని తెలిపారు. బ్యాంకు ఖాతాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు గురవమ్మ, రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు కృష్ణవేణి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు గురవారెడ్డి, పార్టీ మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పయ్యద్ కరీముల్లా, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునిరత్నంరెడ్డి, నాయకులు కందాటి ప్రభాకర్‌రెడ్డి, మహేష్, లోకనాథరెడ్డి, రామయ్య ఆచారి, గుణశేఖర్ నాయుడు, మురగయ్య, మునిరెడ్డి, గురునాథం, నీలకంఠారెడ్డి, మస్తాన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

శ్రీకాళహస్తి: రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యేలా ప్రజలు ఆదరించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. సిద్ధం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొట్టంబేడు మండలంలోని గద్దగుంట, సిద్దిగుంట, ఎస్టీకాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పథకాల లబ్ధిని వివరిస్తూ సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందజేశారు. ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన చేస్తున్నారని తెలిపారు. అర్హత ఉంటే పథకాలు ఇంటికే చేరుతున్నాయన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను శ్రీవాణిరెడ్డి వివరించారు. సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరోసారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం



రైతు భరోసా కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: గ్రామ స్వరాజ్యం సచివాలయాలతోనే సాధ్యమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చల్లపాళెంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఎంపీ గురుమూర్తితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో గొప్ప ఆలోచనతో సచివాలయాల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. ప్రజల ఇంటి ముంగిటే సేవలందిస్తూ గ్రామస్వరాజ్యాన్ని సీఎం జగనన్న తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లప్పరెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, మునిరాజా, మురళిబాబు, రజనీకాంత్, పద్మనాభం, కేశవులు, ప్రసాద్, సురేష్, ప్రబోద్, మహేష్, చెంచయ్య,మురళి, మధు, సునీత తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పుల్లారెడ్డికండ్రిగ, అమ్మపాళెం , కాపుగున్నేరి గ్రామాల్లో సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్‌లు నీలమ్మ, మధుమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు శాంతి, నాయకులు చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కందాటి ఈశ్వర్‌రెడ్డి, బంగారు చిట్టి, యుగంధర్‌రెడ్డి, రఘురెడ్డి, చంద్రారెడ్డి, అన్నయ్య, పోలయ్య, గంగిరెడ్డి, పట్టాభి, చుక్కల కిరణ్, రవీంద్రారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భాస్కర్, శేఖర్‌రెడ్డి, సునీత, ఎంపీటీసీ సభ్యురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

‘సిద్ధం’ సభను విజయవంతం చేద్దాం



సిద్ధం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త రాజేష్, నాయకులు

సత్యవేడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లా రాప్తాడులో ఈనెల 18న నిర్వహించనున్న ‘సిద్ధం’ సభను విజయవంతం చేద్దామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సత్యవేడులో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఆయన సమావేశమయ్యారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ వేదిక నుంచే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ సీపీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ.నిరంజన్ రెడ్డి, జిల్లా మహిళా సభ్యురాలు మస్తాని, జిల్లా యువత ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు శ్యాంప్రసాద్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు వంశీ, పార్టీ నాయకులు బెల్లురమేష్, గురుప్రసాద్, సురేంద్రరెడ్డి, పునిదకుమార్, శ్రీరాములు రెడ్డి, శరవణన్, డేవిడ్, సుధాకర్ రాజు, సోము, జయ, సురేష్, పళణి పాల్గొన్నారు.

ఉత్తమ వలంటీర్‌గా వెంకటసుబ్బమ్మ





ప్రశంసాపత్రం అందుకుంటున్న వలంటీర్, సత్యవేడు: సామగ్రిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

సత్యవేడు: మండలంలోని దాసుకుప్పం సచివాలయ గ్రామ వలంటీర్ వెంకటసుబ్బమ్మ ఉత్తమ యోగ్యతా ప్రశంసా పత్రం అందుకుంది. తిరుపతి కలెక్టర్ కార్యలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఆదిశేషయ్య ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందించారు. పంచాయతీ పరిధిలో హాజరు, పింఛన్ పంపిణీ, సంక్షమ పథకాలే అర్హులకు అందించడం, సర్వేల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రశంసా పత్రం లభించిందని ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఎంపీడీఓతో పాటు ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి అభినందించారు.

సేవారత్నకు ఐదుగురు ఎంపిక

సత్యవేడు: మండలంలో సేవా రత్న అవార్డుకు ఐదుగురు వలంటీర్లు ఎంపికయ్యారు. త్వరలో జరగనున్న గ్రామ వలంటీర్ల పురస్కారాల ప్రదానానికి సంబంధించి సామగ్రి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరింది. వలంటీర్లకు అందజేయనున్న ప్రశంసాపత్రాలు, శాలువాలు, మెడల్స్, బ్యాడ్జీలను ఎంపీడీఓ కె.చంద్రశేఖర్ పరిశీలించారు. 17 సచివాలయాల పరిధిలో 271 మంది గ్రావాలంటీర్లకు సేవమిత్ర, ఐదుగురికి సేవతర్న అవార్డు అందజేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ శివయ్య రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అయ్యప్ప, సెక్రటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ వితరణ



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఏడీ సునీత

రేణిగుంట: రేణిగుంట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం శుక్రవారం విర్బాక్ యానిమల్ హెల్త్ ఇండియా కంపెనీ ప్రతినిధులు రూ.లక్ష విలువైన వాటర్ ప్లాంట్‌ను వితరణగా అందజేశారు. రేణిగుంట పశువైద్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సునీత చేతుల మీదుగా ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. విర్బాక్ సంస్థ జిల్లా మేనేజర్ ఎం.తిరుపతిరెడ్డి, కంపెనీ డాక్టర్ కైలాష్, బిజినెస్ ఆఫీసర్ మణికంఠ బృందం స్కూల్ హెచ్ఎం ప్రసాద్, జీ.రఘుప్రసాద్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ఏర్పేడు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని రేణిగుంట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి కృష్ణమంజరి అన్నారు. శుక్రవారం ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నివారణపై అవగాహన, ర్యాలీ జరిగింది. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలతో అనేక అనర్థాలు వాటిల్లుతాయన్నారు. హెచ్ఎం సునీత, అంగన్‌వాడీ సూపర్ వైజర్ భారతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే మేమంతా..

నారాయణవనం: సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎంగా జగనన్నే రావాలని, అభ్యర్థిని గెలిపించుకునేందుకు తామంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉంటామని పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ శుక్రవారం రాత్రి ఎంపీపీ దివాకర్‌రెడ్డి నివాసంలో పార్టీ శ్రేణుల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజేష్ మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి మరో సారి రావాలంటే సత్యవేడు స్థానంలో పార్టీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించుకోవాలడానికి అందరూ సమిష్టిగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరగనున్న సిద్ధం పోస్టర్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, కోఆప్షన్ సభ్యుడు మణిరెడ్డి, నాయకులు దొరైరాజ్, ఆర్టీసీ గోపాల్, చిన్నదొరై, తిరువెంగడం, గోపాల్, రజని, ఏలుమలై, రామన్, శంకరయ్య, కేశవులు,శరవణ, హేమచంద్రారెడ్డి, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం



ఏర్పేడు: పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



పిచ్చాటూరు: ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ

ఏర్పేడు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ మురగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బండారుపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని బండారుపల్లె, ఎస్సీ, ఎస్టీ కాలనీల నుంచి వచ్చిన 279 మందికి బీపీ, షుగర్, గళ్ల, రక్త తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏర్పేడు పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రియ, సీహెచ్‌ఓ శివరాజు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

306 మందికి వైద్య పరీక్షలు

పిచ్చాటూరు: మండలంలోని ఎస్ఎస్‌బీ పేట సచివాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష –2 వైద్య శిబిరం నిర్వహించారు. 306 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ హమీద్ తెలిపారు. చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ పూజిత, పీహెచ్‌సీ డాక్టర్లు హమీద్, మునిచరిత్ర వైద్య సేవలు అందించారు. 25 మందికి అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.వెంకటచలపతిరాజు, ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రిపసూదన్ రావు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ రాజు,నాయకులు ఆర్ముగం రెడ్డి, విశ్వనాథం, చంద్రన్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.